RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 01 సంచిక 444 శుక్రవారం 23 మే 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneously Published from Andhra Pradesh &Telangana

## మైండ్ బ్లాక్?



సీబీఐకు చుక్కలు చూపిస్తున్న జీవన్ లాల్

తలలు పట్టుకుంటున్న అధికారులు

ఒక్కొక్కటిగా వెలుగులోకి అక్రమాలు

బినామీల పేరు మీద వందల కోట్ల ఆస్తులు

రెండు తెలుగు రాష్ట్రాల్లో స్థిరాస్తులు

అధికారిని అదుపులోకి తీసుకోవడం సీబీఐ చరిత్రలో తొలిసారి

> చరిత్రలో తొలిసారిగా సిబిఐ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. అసలు తీయ లాగినా కూడా డొంక కదలకపోవడంతో విస్తు పోతున్నారు. ఈడీ అధికారులతో ఎన్నో ఆర్థిక అక్రమాలకు సంబంధించిన కేసులను చేదించిన చరిత్ర సీబీఐ కి ఉంది. కానీ ఇండియన్ రెవెన్యూ సర్వీస్ కు సంబంధించిన అధికారి జీవన్ లాల్ విషయంలో మాత్రం సిబిఐ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఆర్థిక అక్రమాలకు.. అవకతవకలకు.. లంచాలకు అలవాటు పడిన ఆయన.. ఇష్టానుసారంగా వ్యవహరించాడు.

హైదరాబాద్ అడ్డగోలుగా సంపాదించి.. కోట్లకు పడగలెత్తాడు. అయితే ఇటీవల 70 లక్షల లంచానికి సంబంధించిన కేసులో సిబిఐ అధికారులకు అడ్డంగా దొరికిపోయిన ఆయన.. ఇప్పుడు జైల్లో ఉన్నప్పటికీ కూడా.. సిబిఐ అధికారులకు చుక్కలు చూపిస్తున్నాడు.వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ తనయుడిగా జీవన్ లాల్ అప్పటి అధికార పార్టీలో తెర వెనుక చక్రం తిప్పాడు. ఆయన ఏకంగా తెలంగాణ ఆదాయపు పన్ను శాఖలో కీలక పోస్టింగ్ సంపాదించాడు. ఆ తర్వాత ఇక్కడ పెద్ద పెద్ద కంపెనీలకు మేళ్ళు చేకూర్చాడు. దానికి ప్రతిగా భారీగా లంచాలు వసూలు చేశాడు. సాధారణంగా లంచాలను పరోక్షంగా అధికారులు వసూలు చేస్తుంటారు. కానీ జీవన్ లాల్ స్టైల్ మాత్రం దానికి పూర్తి విభిన్నం. లంచాల కోసం అతడు ఏకంగా ఒక విభాగాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. అంతేకాదు లంచాలను వసూలు చేస్తూ.. వాటిని తన బినామీ ల పేరు మీద నమోదు చేసేవాడు. షాపూర్జీ

మిగతా 2లో


## హద్దు దాటుతోంది

సమాఖ్య నిర్మాణాన్ని ఉల్లంఘిస్తోంది

కార్పోరేషన్‌పై క్రిమినల్ కేసు ఎందుకు

ఈడీపై సుప్రీం కోర్టు ఘాటు వ్యాఖ్యలు

కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ఈడీపై గురువారం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈడీ అన్ని పరిమితులు దాటుతోందని ఘాటుగా వ్యాఖ్యానించింది. దేశ సమాఖ్య నిర్మాణాన్ని పూర్తిగా ఉల్లంఘిస్తోందని మండిపడింది. తమిళనాడు స్టేట్ మార్కెటింగ్ కార్పొరేషన్‌టీ ఏఎస్ఎంఏసీ పై దర్యాప్తు, దాడులను నిలిపివేస్తూ ఈ మేరకు వ్యాఖ్యానించింది.



2

## హైటెక్ మాస్ చీటింగ్ !



2

అరుణాచల్‌లో పోటీ పరీక్షలు..

హర్యానా నుంచి సమాధానాలు,

53 మంది అరెస్ట్

హర్యానాకు చెందిన అభ్యర్థులు అరుణాచల్ ప్రదేశ్‌లోని సెంటర్లలో పోటీ పరీక్షలు రాశారు. సుమారు 2,600 కిలోమీటర్ల దూరంలో ఉన్న వీరికి హర్యానా నుంచి కొందరు సహాయం చేశారు. ఎలక్ట్రానిక్ పరికరాల ద్వారా సమాధానాలు చెప్పారు. ఒక అభ్యర్థి అనుమానాస్పద ప్రవర్తనతో ఈ హైటెక్ మాస్ చీటింగ్ బయటపడింది.

## భాగ్యనగరంలో వరదలు

తడిసి ముద్దయిన నగరం

ట్రాఫిక్ సమస్యలు,

విద్యుత్తు అంతరాయాలు

సైదాబాద్ గ్రీన్ పార్క్ కాలనీలో


కొట్టుకుపోయిన కార్లు,

ద్విచక్ర వాహనాలు

వాహనాలను

కాపాడుకునే ప్రయత్నం

చేసిన స్థానికులు



2

## సీఎం కార్యాలయంలో నకిలీ ఓఎస్డీ



2

తెలంగాణ సీఎం ఓ ఎస్డీ అంటూ మోసాలు

పలువురి వ్యాపారుల వద్ద డబ్బులు డిమాండ్

అరెస్టు చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు

## సీఎం హోదాలో నాంపల్లి కోర్టుకు రేవంత్

రెండోసారి కోర్టుకు

ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని గతంలో కేసులు నమోదు

ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించారంటూ నమోదైన కేసుల్లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి నాంపల్లి మనోరంజన్ కోర్టుకు హాజరయ్యారు. పీసీసీ చీఫ్‌గా ఉన్న టైంలో ఆయన చేసిన వ్యాఖ్యలు, నిబంధనల ఉల్లంఘనలపై అప్పట్లో నల్గొండ టూటౌన్, మెదక్ జిల్లాలోని కౌడిపల్లి, బేగంబజార్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయ్యాయి. విచారాణలో భాగంగా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హెూదాలో రెండోసారి కోర్టుకు హాజరయ్యారు.

2



## గొంతెండుతోంది !

కరీంనగర్ లో తాగునీటి కష్టాలు

నీటి కోసం తండ్లాట

రిజర్వాయర్లకు పరుగులు తీస్తున్న జనం

హైలెవల్, లో లెవల్ జోన్లకు తీవ్ర అంతరాయం

ఎల్ఎండీ రిజర్వాయర్‌లో నీటి నిల్వలు తగ్గుముఖం



**కరీంనగర్** ఎండతీవ్రతతోపాటు కరీంనగర్ లో ప్రజల గొంతెండిపోతున్నది. నాలుగైదేండ్లుగా లేని నీటి సమస్య మళ్లీ ఇబ్బంది పెడుతున్నది. రాంనగర్ ప్రాంతంలో వారం రోజులుగా ప్రజలు తాగునీటి కోసం తండ్లాడుతున్నారు. నాలుగురోజులపాటు నీటి సరఫరా నిలిచిపోగా ప్రస్తుతంగా రెండురోజులకోసారి 20 నిమిషాలపాటే నీటి సరఫరా



జరుగుతుండడంతో ప్రజలు తాగునీటి కోసం క్యాన్లు చేత బూని రిజర్వాయర్ల వద్దకు పరుగులు తీస్తున్నారు. హౌజింగ్ బోర్డు కాలనీ లో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్లాల్ ఖట్టర్ నాలుగు నెలల క్రితం 24 గంటల నీటి సరఫరా పథకాన్ని

మిగతా 2లో

## హైదరాబాద్‌కు 2000 ఈ-బస్సులు

ప్రకటన విడుల చేసిన కేంద్రమంత్రి కుమారస్వామి



2

## బుల్లెట్ దిగిందా... లేదా?

లేఖలు రాసి దులుపుకోవడం కాదు

కరీంనగర్-హసన్ పర్తి నూతన రైల్వే లేన్ నిర్మాణంపై త్వరలో నిర్ణయం

రూ.1480 కోట్ల వ్యయమవుతుందని డీపీఆర్

కేంద్ర మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్

ప్రధాని మోదీ చేతుల మీదుగా వర్చువల్‌గా కరీంనగర్ సహా 103 రైల్వే స్టేషన్ల ప్రారంభం



2

## రాష్ట్రంలో కమీషన్ల పాలన

30 శాతం కమషన్ లేనిదే ఫైలు కదులతలేదు

ఆ పనుల్లోనే కాంగ్రెస్ నేతలు బిజి

పార్టీ కోసం పనిచేసేటోళ్లకు అధిక ప్రాధాన్యం

కాంగ్రెస్, బిజేపీ దొంగలే మేడిగడ్డను పేల్చేశారెమో ?

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2



## సీఎం కార్యాలయంలో నకిలీ ఓఎస్డీ

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యాలయంలోని ఓఎస్డీగా పని చేస్తున్నట్లు చెప్పి ప్రముఖ వ్యాపారవేత్తలను బెదిరించి డబ్బులు డిమాండ్ చేస్తున్న ఓ మాజీ క్రికెటర్‌ను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన బుడుమూరు నాగరాజు అనే వ్యక్తిని ఆంధ్రప్రదేశ్‌లో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం హైదరాబాద్‌కు తరలించి రిమాండ్‌కు తరలించారు.సీఎం ఓఎస్డీ పేరుతో నకిలీ ఈ-మెయిల్? ఐడీని సృష్టించాడని అధికారులు గుర్తించారు. ఈ నకిలీ గుర్తింపుతో ర్యాపిడో, కంట్రీ డిలైట్ వంటి ప్రముఖ కంపెనీల ఎండీలకు ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేసినట్లు పోలీసుల విచారణలో తేల్చారు. పలు రియల్ ఎస్టేట్ కంపెనీల ఛైర్మన్‌లకు వాట్సాప్ సందేశాలు పంపినట్లు కూడా దర్యాప్తులో తేలింది. బుడుమురు నాగరాజుపై ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో దాదాపు 30 కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

## రాష్ట్రంలో కమీషన్ల పాలన

హైదరాబాద్: కష్టంలో ఉన్న తల్లిలాంటి పార్టీని నమ్ముకొని ఉండే వారే నిజమైన కార్యకర్తలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అవకాశవాదులే సిగ్గులేకుండా పార్టీ మారుతారని విమర్శించారు. పార్టీ నుంచి పారిపోయిన వారి పేర్లు తీసుకొని వారిని పెద్దోళ్లను చేయొద్దన్నారు. పార్టీ కోసం కొట్లాడేవారికే అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో నిర్మల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో కమీషన్ల పాలన కొనసాగుతున్నది. కమీషన్ల పనిలో కాంగ్రెస్ నేతలు బిజీగా ఉన్నారు. 30 శాతం కమీషన్ లేనిదే ఫైల్‌లు కదులుతలేవు. తమ ప్రభుత్వంలో ఫైల్‌లు కదలాలి అంటే మంత్రుల చెయ్యి తడపాల్సిందేనని కొండా సురేఖ చెప్పారు. మా ప్రభుత్వంలో మంత్రులు 30 శాతం కమిషన్ తీసుకుంటున్నారు ఇంకొక కాంగ్రెస్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చెప్పారు. ఈ కమీషన్ల నుంచి దృష్టి మరల్చేందుకే కమిషన్. రెండు లక్షల రుణమాఫీ ఎంతమంది చేశారు? రూ.50 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి.. రూ.12 వేల కోట్ల రుణమాఫీ మాత్రమే చేశారు. రుణమాఫీ ఇచ్చింది పావు వంతే. రాష్ట్రంలో 500 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ కాంగ్రెస్, బీజేపీ దొంగలే మేడిగడ్డ దగ్గర బాంబు పెట్టి పేల్చేశారని నా అనుమానం. పాలమూరులాగే కాళేశ్వరంలోనూ నిజం తెలుస్తుంది.

## మైండ్ బ్లాక్ !

పల్లోంజీ గ్రూపునకు సంబంధించిన ఫైల్ క్లియరెన్స్ విషయంలో 70 లక్షల లంచాన్ని జీవన్ లాల్ డిమాండ్ చేశాడు. చివరికి ఆ వ్యవహారం కాస్త సిబిఐ దాకా వెళ్ళింది. దీంతో సిబిఐ దర్యాప్తు మొదలుపెట్టి జీవన్ లాల్ ను అదుపులోకి తీసుకుంది. ఆ తర్వాత అతని వ్యవహారాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుంటే సిబిఐ అధికారులకు మైండ్ పోయినంత పని అయింది. చివరికి అతడు వసూలు చేసిన లంచాలు.. రిజిస్ట్రేషన్ చేసిన ఆస్తులు.. ఇతర వ్యవహారాలు చూసి అధికారులకు దిమ్మ తిరిగిపోయింది. అయితే ఇదంతా ట్రైలర్ మాత్రమేనని.. అసలు సినిమా అంతకుమించి అనే రేంజ్ లో ఉందని సిబిఐ అధికారులు చెబుతున్నారు.. సాధారణంగా అధికారులు లంచాలు వసూలు చేస్తే.. వాటిని పరోక్షంగా వసూలు చేస్తుంటారు. జీవన్ లాల్ మాత్రం వసూలు చేసిన లంచాలను స్థిరాస్తులను కొనుగోలు చేయడానికి ఉపయోగించాడు. పైగా వాటిని తన బినామి ల పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించాడు. ఇంకా కొన్ని ఆస్తులునైతే తన భార్య తరపున బంధువుల పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకుని.. ఒరిజినల్ డాక్యుమెంట్స్ తన వద్ద పెట్టుకున్నాడు. అనధికారికంగా తెలిసిన సమాచారం ప్రకారం జీవన్ లాల్ ఆస్తులు వందల కోట్లల్లో ఉంటాయని తెలుస్తోంది. హైదరాబాద్ మాత్రమే కాకుండా.. ఏపీలోని విజయవాడ, విశాఖపట్నం.. ఇతర ప్రాంతాలలో అతడికి భారీగా ఆస్తులు ఉన్నట్టు తెలుస్తోంది. లంచాలకు సంబంధించిన కేసులో ఒక అధికారిని అదుపులోకి తీసుకోవడం సిబిఐ చరిత్రలో తొలిసారి. అయితే లంచాల వ్యవహారంలో జీవన్ లాల్ మాత్రమే ఉన్నాడా.. ఇంకా ఎవరైనా ఉన్నారా.. అనే కోణంలో సిబిఐ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

## హైదరాబాద్‌కు 2000 ఎలక్ట్రికల్ బస్సులు

ప్రధాన మంత్రి ఈ-డ్రైవ్ పథకం కింద హైదరాబాద్‌కు 2000 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయిస్తామని కేంద్ర మంత్రి కుమారస్వామి తెలిపారు. రాష్ట్రాలకు ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపుపై కుమారస్వామి గురువారం ఓ ప్రకటన చేశారు. పీఎం ఈ-డ్రైవ్ కింద 11వేల ఈ - బస్సులు మంజూరు చేయాలని నిర్ణయించినట్టు చెప్పారు.సుమారు 11వేల ఈ-బస్సులను 5 నగరాలకు కేటాయిస్తామన్నారు. వీటిలో బెంగళూరుకు 4,500, ఢిల్లీకి 2,800, అహ్మదాబాద్‌కు 1000, సూరత్‌కు 600 బస్సులు కేటాయిస్తామని పేర్కొన్నారు. మొత్తం 14,028 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. పీఎం ఈ-డ్రైవ్ కింద ఎలక్ట్రిక్ బస్సుల కోసం కేంద్రం రూ.10,900 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

## భారీ వర్షం

హైదరాబాద్: ద్రోణి, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో హైదరాబాద్ వ్యాప్తంగా బుధవారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు వర్షం కురిసింది. దీంతో హైదరాబాద్ నగరం తడిసిముద్దయింది. అనేక ప్రాంతాల్లో రోడ్లపైకి నీరు చేరడంతో పాటు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. సాయంత్రం తర్వాత వర్షం పెరగడంతో రోడ్లపై ట్రాఫిక్ స్తంభించి, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పంజాగుట్ట, జూబ్లీహిల్స్, మాదాపూర్, గచ్చిబౌలి, సికింద్రాబాద్, ఉప్పల్, రామంతాపూర్, ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్, హయత్‌నగర్, ఆర్టీసీ క్రాస్‌రోడ్, సంతోష్‌నగర్, పాతబస్తీ సహా దాదాపు నగరంలోని అన్ని ప్రాంతాల్లో వర్షం కురిసింది. వర్షం కారణంగా కొన్నిచోట్ల చెట్లు విరిగిపడడంతో పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.వరదలో చిక్కుకుపోయిన కార్లు, బైకులు : రాత్రి కురిసిన వర్షానికి సైదాబాద్ గ్రీన్ పార్క్ కాలనీ రోడ్ నెంబర్ 6లో కార్లు, ద్విచక్ర వాహనాలు కొట్టుకుపోయాయి. సకాలంలో స్పందించిన స్థానికులు కొట్టుకుపోతున్న కార్లను, బైకులను కాపాడే ప్రయత్నం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి గ్రీన్ పార్క్ కాలనీ మీదుగా సరూర్? నగర్ చెరువుకు వరద పోటెత్తింది. దాంతో వీధుల్లో నిలుపుకున్న బైకులు, కార్లు వరదలో చిక్కుకున్నాయి.

## గొంతెండుతోంది !

ప్రారంభించగా నేడు రో జువారి నీటి సరఫరా కూడా కష్టతరంగా మారింది. 24 గంటల నీటి సరఫరా కోసం హౌజింగ్ బోర్డు కాలనీ, గాయత్రీనగర్ ఎం పిక చేసి ఇక్కడ ఫిల్టర్ బెడ్ ఏర్పాటు చేసి తాగునీటి కుళాయిలకు మీటర్లను కూడా బిగించారు. అయితే అవి పనికిరాకుండా పో తున్నాయి. ఒక్క రాంనగర్, హౌజింగ్ బోర్డు కాలనీలే కాకుండా నగరంలోని హైలెవల్, లోలెవల్ జోన్లలో నీటి సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతున్నది.ఎల్ఎండీ రిజర్వాయర్లో రోజు రోజుకు నీటి నిల్వలు తగ్గుముఖం పడుతుండడంతో నగరంలో నీటి సరఫరా విషయంలో ఇబ్బందులు వస్తున్నాయి. ఫిబ్రవరి వరకు ప్రతిరోజు మంచినీటి సరఫరా చేసిన అదికారులు ఈ నెల మొదటి వారం నుంచే హైలెవల్ జోన్ పరిధిలోని ఆరు డివిజన్లలో రెండు రోజులకొ కసారి నీటిని అందిస్తున్నారు. ఇక వారం రోజులుగా నగరవ్యాప్తంగా రెండు రోజులకొకసారి సరఫరా చేస్తుండగా, ప్రజలు నీటి సంపులు, ట్యాంకులను వినియోగించే పరిస్థితి వచ్చింది. ప్రస్తుతం ఎన్ఎండీలో 6.74 టీఎంసీల నీరు ఉండడంతో వర్షాలు పడకుంటే ఈ మాసాంతంతోపాటు జూన్ మొ దటి వారంలో మరిన్ని కష్టాలు పడే అవకా శం ఉన్నది. ఈ పరిస్థితుల్లో తాగునీటి సరఫరాకు మరిన్ని ఇబ్బందులు వచ్చే ముప్పు కనిపిస్తున్నది.

ఫిల్టర్ బెడ్ లో 63 ఎంఎల్ డి శుద్ధి చేసే సామర్థ్యం ఉంది. ప్రస్తుతం ఎల్ఎండీలో 6.74 టీఎంసీల నీరు మాత్రమే ఉండడంతో రా వాటర్ తీసుకోవడానికి బూస్టర్ పంపుల ను వినియోగిస్తుండగా, 50 నుంచి 52 ఎంఎల్డీలు మాత్రమే వస్తున్నది. ఆ నీటినే ఫి ల్టర్ చేసి నగరానికి సరఫరా చేస్తున్నారు. నగరానికి మంచినీటిని అందించే ఫిల్టర్ బెడ్ లో కి సరిపడా నీరు అందడం లేదని బల్దియా ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నారు. అ యితే ఫిల్టర్ బెడ్ కు సరిపడా నీరందకపోవడంతో హైలెవల్ జోన్లో ఒక రోజు, లో లెవల్ జోన్లో మరొక రోజు సరఫరా చేస్తున్నారు. ఎ ఫ్ఎండీలో మరింత నీటి మట్టం తగ్గితే వచ్చే రా వాటర్లో మలినాలు ఎక్కువగా ఉండే ము ప్పు ఉందని, దీనిని ఫిల్టర్, పంపింగ్ చేసేందుకుఇబ్బందులు వస్తాయని చెబుతున్నారు.నగరపాలక సంస్థ పదవీకాలం ముగియవస్తున్నందన్న హడావుడిలో కేంద్ర మంత్రిచేత 24 గంటల నీటి సరఫరా పథకాన్ని ప్రారంభింపజేశారు కానీ సరఫరాలో నగరపాలక సంస్థ వైఫల్యం చెందింది. పనులు సంపూర్ణంగా పూర్తికాకున్నా గత పాలకులు తమ హయాంలో జరిగిందని చెప్పుకునేందుకు ఈ పథకాన్ని ప్రారంభించారు కానీ అమలుపై శ్రద్ధ వహించలేదు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించాలి.రాంనగర్ లో తాగునీటి సమస్యపై డీఈ శ్రీనివాస్ కు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదు. ఈ ప్రాంతానికి 20 నిమిషాలపాటే రెండు రోజులకోసారి నీటి సరఫరా సాగుతుంది. డ్రైనేజీలో ప్రవహిస్తున్న కలుషిత నీటి కారణంగా రాంనగర్ వాసులు మున్సిపల్ మంచినీటిపైనే ఆధారపడ్డారు. అయితే సరిపడా నీటి సరఫరా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నీటి సరఫరా అంతరాయాన్ని తొలగించకుంటే ప్రజాందోళన తప్పదు.

## హద్దు దాటుతోంది

ఢిల్లీ: కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ఈడీపై గురువారం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈడీ అన్ని పరిమితులు దాటుతోందని ఘాటుగా వ్యాఖ్యానించింది. దేశ సమాఖ్య నిర్మాణాన్ని పూర్తిగా ఉల్లంఘిస్తోందని మండిపడింది. తమిళనాడు స్టేట్ మార్కెటింగ్ కార్పొరేషన్‌టీ ఏఎస్‌ఎంఏసీ పై దర్యాప్తు, దాడులను నిలిపివేస్తూ ఈ మేరకు వ్యాఖ్యానించింది. సంబంధించిన పిటిషన్‌ను భారత ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్, జస్టిస్ ఏజీ మసిహ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. టీఏఎస్‌ఎంఏసీ తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. టీఏఎస్‌ఎంఏసీ మద్యం దుకాణాలను ఇచ్చే కార్పొరేషన్ అని తెలిపారు. ఈ దుకాణాలను ఇచ్చిన వారిలో కొందరు నగదు తీసుకుంటున్నట్లు తేలిందని చెప్పారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం 2014-2021 మధ్య 41 ఎఫ్ఐఆర్‌లు దాఖలు చేసిందని అన్నారు. 2025లో ఈడీ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంపై దాడులు చేసిందని, అన్ని ఫోన్‌లను తీసుకొని క్లోన్ చేశారని సిబల్ పేర్కొన్నారు.ఈ క్రమంలో స్పదించిన సీజేఐ, “ఈడీ వ్యక్తులపై కేసు నమోదు చేయొచ్చు. కానీ ఒక కార్పొరేషన్‌పై క్రిమినల్ కేసు ఎందుకు” అని అడిగారు. అనంతరం ఈడీ అన్ని పరిమితులను దాటుతోందన్నారు. రాష్ట్రం ఇప్పటికే అధికారులపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసిందని, వారిపై చర్యలు తీసుకుంటున్నారని సీజేఐ అన్నారు. ఈడీ అనవసరంగా(ఇలా ఎందుకు చేయాలి), ముందస్తు నేరం ఎక్కడ ఉంది ఇందులో అని సీజేఐ ప్రశ్నించారు. ఈ మేరకు దాఖలు చేసిన పిటిషన్‌పై నోటీసులు జారీ చేయాలని ధర్మాసనం నిర్ణయించింది. ఈ విషయంలో ఈడీ సమాధానం దాఖలు చేయాలని చెప్పింది. ఈ పిటిషన్‌పై విచారణ సెలవుల తర్వాత చేస్తామని ధర్మాసనం పేర్కొంది.ఈడీ తరపున వాదిస్తున్న అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వీ రాజు, తాము(ఈడీ) ఏ తప్పు చేయలేదని ధర్మాసనానికి చెప్పారు. రూ.1000 కోట్ల కుంభకోణం జరిగిందన్నారు. లెక్కలో లేని నగదు సృష్టించారని చెప్పారు. ఈ సమాచారాన్ని అఫిడవిట్‌లో సమర్పించడానికి కోర్టును రాజు అనుమతి రోరారు. దానికి కోర్టు అనుమతిచ్చింది.ఈడీ తమ అధికారాలను అతిక్రమించిందని తమిళనాడు ప్రభుత్వం, టీఏఎస్‌ఎంఏసీ ఆరోపించాయి. అతి చట్టవిరుద్ధమని పేర్కొన్నాయి.

## హైటెక్ మాస్ చీటింగ్ !

ఇటానగర్: హర్యానాకు చెందిన అభ్యర్థులు అరుణాచల్ ప్రదేశ్‌లోని సెంటర్లలో పోటీ పరీక్షలు రాశారు. సుమారు 2,600 కిలోమీటర్ల దూరంలో ఉన్న వీరికి హర్యానా నుంచి కొందరు సహాయం చేశారు. ఎలక్ట్రానిక్ పరికరాల ద్వారా సమాధానాలు చెప్పారు. ఒక అభ్యర్థి అనుమానాస్పద ప్రవర్తనతో ఈ హైటెక్ మాస్ చీటింగ్ బయటపడింది. దీంతో హర్యానాకు చెందిన 53 మంది అభ్యర్థులను పోలీసులు అరెస్ట్ చేశారు. మే 18న జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్, ల్యాబ్ అటెండెంట్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీ కోసం నియామక పరీక్షలను సీబీఎస్ఈ నిర్వహించింది. కాగా, హర్యానాకు చెందిన కొందరు అభ్యర్థులు అరుణాచల్ ప్రదేశ్ రాజధాని ఇటానగర్‌ని పరీక్షా కేంద్రాలను ఎంచుకున్నారు. వారు అక్కడకు చేరుకుని పరీక్షలకు హాజరయ్యారు. మే 18న సాయంత్రం ల్యాబ్ అటెండెంట్ పరీక్ష సమయంలో కింగ్‌కప్ పబ్లిక్ స్కూల్‌లో ఒక అభ్యర్థి అనుమానాస్పద ప్రవర్తనను సిబ్బంది గమనించారు. అతడ్ని చెక్ చేయగా లోదుస్తుల్లో దాచిన చిన్న ఎలక్ట్రానిక్ పరికరం, చిన్న ఇయర్‌పీస్ దొరికాయి. దీంతో పోలీసులను రప్పించారు. అభ్యర్థులందరినీ తనిఖీ చేయగా హర్యానాకు చెందిన 23 మంది వద్ద ఇలాంటి పరికరాలు లభించాయి. దీంతో వారిని అరెస్ట్ చేశారు.మరోవైపు వివేకానంద కేంద్ర విద్యాలయంలో మరో అనుమానితుడిని పోలీసులు పట్టుకున్నారు. దర్యాప్తు తర్వాత మిగిలిన నిందితులను అరెస్ట్ చేశారు. ఉదయం జరిగిన ఇతర పరీక్షలకు హాజరైనా అభ్యర్థుల వద్ద కూడా ఇలాంటి పరికరాలు ఉన్నట్లు పోలీసులు తెలుసుకున్నారు. హోటల్స్‌తోపాటు ఇతర ప్రదేశాల్లో ఉన్న హర్యానాకు చెందిన మొత్తం 53 మంది అభ్యర్థులను అరుణాచల్ ప్రదేశ్ పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా, ఇటానగర్‌లో పోటీ పరీక్షలు రాసిన ఈ అభ్యర్థులకు 2,600 కిలోమీటర్ల దూరంలో ఉన్న హర్యానా నుంచి ఎలక్ట్రానిక్ పరికరాల ద్వారా సమాధానాలు అందాయని పోలీస్ అధికారి తెలిపారు. జీఎస్ఎం ఆధారిత గాడ్జెట్‌లు, మైక్రో ఇయర్‌పీస్‌లు, అధునాతన ఎలక్ట్రానిక్ పరికరాలు ఉపయోగించి హర్యానా అభ్యర్థులు పరీక్షల్లో హైటెక్ మోసానికి పాల్పడ్డారని ఆరోపించారు. 29 పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ప్రశ్నాపత్రం లీకైనట్లు అనుమానం వ్యక్తం చేశారు.మరోవైపు నాగాలాండ్‌లోని దిమాపూర్, సిక్కిం, ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్ పరీక్షా కేంద్రాల్లో కూడా ఇలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు జరిగినట్లు తెలిసిందని పోలీస్ అధికారి తెలిపారు. దీంతో ఈ హైటెక్ మాస్ కాపీయింగ్‌పై దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. 2,600 కిలోమీటర్ల దూరం నుంచి దీనికి నేతృత్వం వహించిన హర్యానా సూత్రధారి, వ్యక్తుల కోసం వెతుకుతున్నట్లు వివరించారు. ఈ ఆపరేషన్ వెనుక ఉన్న విస్తృత నెట్‌వర్క్‌ను గుర్తించడానికి అంతర్రాష్ట్ర పోలీసులతో కలిసి దర్యాప్తు చేస్తామని వెల్లడించారు.

## బుల్లెట్ దిగిందా? లేదా?

హైదరాబాద్: గతంలో బిఆర్ఎస్ సహా కొంతమంది నాయకులు ప్రతిదానికి లేఖలు రాసి చేతులు దులుపుకున్నరని ఇప్పుడు ఇంత అభివృద్ధి జరుగుతుంటే ఇదంతా తమ వల్లే జరిగిందని వాళ్లు ప్రచారం చేసుకుంటున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శలు గుప్పించారు. మాటలు కాదు బుల్లెట్ దిగిందా లేదా చూడాలి” అంటూ వ్యాఖ్యానించారు. ఈ రోజు దేశవ్యాప్తంగా ఆధునీకరించిన 103 రైల్వే స్టేషన్లను ప్రధానమంత్రి నరేంద్రమోదీ వర్చువల్ గా ప్రారంభించారు. కరీంనగర్ రైల్వే స్టేషన్ పున: ప్రారంభ కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఎవరి హయాంలో రైల్వే స్టేషన్లు అభివృద్ధి చెందాయో కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణే నిదర్శనమన్నారు. అతి త్వరలోనే జమ్మికుంట రైల్వే స్టేషన్ ను సైతం అమ్రుత్ భారత్ పథకంలో చేర్చి ఆధునీకరిస్తామన్నారు. కరీంనగర్ నుండి హసన్ పర్తి వరకు 61 కి.మీల నూతన రైల్వే లేన్ నిర్మాణంపై సర్వే పూర్తి చేసి డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు కూడా తయారు చేశామన్నారు.ఈ నూతన లేన్ నిర్మాణానికి రూ.1480 కోట్ల వ్యయం అవుతుందని డిపిఆర్ లో పేర్కొన్నారని, దీనిపై అతి త్వరలోనే కేంద్రం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. కరీంనగర్ నుండి తిరుపతికి ప్రతిరోజు రైలు నడపాలని తనతోపాటు పొన్నం ప్రభాకర్ సైతం లేఖలు రాశారని, అయితే రద్దీ, సాంకేతిక కారణాల రీత్యా అది సాధ్యపడలేదన్నారు. వారానికి రెండుసార్లు నడుస్తున్న ఈ రైలును వారానికి 4సార్లు నడిచేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.దేశవ్యాప్తంగా “అమృత్ భారత్” పథకం కింద ఆధునీకరించిన కరీంనగర్ రైల్వే స్టేషన్ పున: ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రముఖులందరికీ నమస్కారం అని, దేశవ్యాప్తంగా 25 వేల కోట్ల వ్యయంతో 1350 రైల్వే స్టేషన్లను “అమృత్ భారత్” పథకం కింద ఆధునీకరిస్తున్నామని, వీటిలో రూ.2 వేల కోట్ల వ్యయంతో ఆధునీకరించిన 103 రైల్వే స్టేషన్లను ఈ రోజు ప్రధాని మోదీ చేతుల మీదుగా వర్చువల్ గా ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ‘మీకు తెలుసు గతంలో, ఇప్పుడు రైల్వే స్టేషన్ ఎట్లా ఉందో తెలుసు. బఆర్ఎస్ పాలనలో లేఖలకే పరిమితమయ్యారే తప్ప చేసిందేమీ లేదు. లేఖలు రాసి దులుపుకోవడం కాదు బుల్లెట్ దిగిందా? లేదా? చూడాలి. ఇయాళ రైల్వే స్టేషన్ లో సదుపాయాలను చూసి సెల్ఫీలు తీసుకునే పరిస్థితి వచ్చింది. ఏ దేశంలోనైనా రైల్వే, రోడ్లు, ఏవియేషన్ వ్యవస్థ బాగుపడితేనే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడతుంది. ఈ మూడు రంగాల అభివృద్ధి తరువాతే అమెరికా అగ్రరాజ్యమైంది. ఇది గమనించే రోడ్లు, రైల్వే, ఏవియేషన్ రంగాలపై మోదీ ప్రత్యేక దృష్టి పెట్టారు. మోదీ పట్టుదల, అకుంఠిత దీక్షవల్లే ఇయాళ రైల్వే స్టేషన్ల రూపురేఖలన్నీ మారిపోతున్నాయి’ అని బండి పేర్కొన్నారు.

# సీఎం హెూదాలో నాంపల్లి కోర్టుకు రేవంత్ రెడ్డి

హైదరాబాద్: ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించారంటూ నమోదైన కేసుల్లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి నాంపల్లి మనోరంజన్ కోర్టుకు హాజరయ్యారు. పీసీపీ చీఫ్‌గా ఉన్న టైంలో ఆయన చేసిన వ్యాఖ్యలు, నిబంధనల ఉల్లంఘనలపై అప్పట్లో నల్గొండ టూటౌన్, మెదక్ జిల్లాలోని కౌడిపల్లి, బేగంబజార్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయ్యాయి. విచారాణలో భాగంగా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హెూదాలో రెండోసారి కోర్టుకు హాజరయ్యారు. మూడు కేసుల్లో వ్యక్తిగతంగా హాజరు కావాలని గతంలో కోర్టు ఆదేశించడంతో ఫిబ్రవరి 20న సీఎం హూదాలో మొదరిసారి కోర్టుకు హాజరయ్యారు. న్యాయస్థానం అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ తాను ఎలాంటి నేరం చేయలేదని, సంబంధం లేని కేసుల్లో ఇరికించారని రేవంత్ చెప్పారు. ఈ మేరకు న్యాయస్థానం సీఎం రేవంత్‌రెడ్డి వాంగ్మూలం నమోదు చేసింది. అప్పటి బీఆర్?ఎస్? ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కేసులు నమోదు చేసిందని పీసీసీ లీగల్‌సెల్ వైస్ ఛైర్మన్ తిరుపతివర్మ పేర్కొన్నారు.

# ఐస్ క్రీమ్ ఉత్పత్తులపై టాస్క్‌ఫోర్స్ దాడులు.....



మన ప్రజా ప్రతినిధి / ఉమ్మడి వరంగల్ :హన్మకొండ రామార%శీ% లోని సాఫ్టీ డాన్ ఐస్ క్రీమ్ కంపెనీ లో ఫుడ్ సేఫ్టీ నియమాలు పాటించకుండా, తయారీ మరియు ఎక్సపెయిరి తేదిలు ముద్రించకుండా, లైసెన్స్ లేకుండా, తయారు చేసి అమ్మకానికి సిద్ధంగా నిల్వ చేసిన దాదాపు 30 రకాల, సుమారు 1,52,000 /- రూపాయల విలువ గల ఐస్ క్రీమ్ ఉత్పత్తులు స్వాధీనం చేసుకున్నారు. వరంగల్ మహా నగరంలో ఫుడ్ సేఫ్టీ విషయంలో నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలు పాటించకుండా ప్రజల ఆరోగ్యంతో ఆటలు ఆడుతున్న వ్యాపారస్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలనే గట్టి నిర్ణయంతో వరంగల్ పోలీసు కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ యం. రంజిత్ కుమార్ మరియు వి. దిలీప్ సబ్ ఇన్స్పెక్టర్ మరియు వారి సిబ్బంది, మరియు పి. వేణు గోపాలు ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ తో సంయుక్తంగా రామారం లోని సాఫ్టీ డాన్ ఐస్ క్రీమ్ తయారీ మరియు డిస్ట్రిబ్యూషన్ కేంద్రంపై దాడి చేసి అమ్మకానికి సిద్ధంగా ఉన్న, ఫుడ్ సేఫ్టీ నియమాలు పాటించకుండా, తయారీ ఎక్సపెయిరీ తేదీలు ముద్రించకుండ అమ్మకానికి సిద్ధంగా ఉన్న ఐస్ క్రీమ్ ఉత్పత్తులు స్వాధీనం చేసుకుని కంపెనీ ఓనర్ రాచూరి లింబాద్రి తండ్రి రామస్వామి, 61 సం.., కులం : దాసరి , ఆర్ /ఓ కాకాజీ కాలనీ, హన్మకొండ, ప్రాపర్టీతో పాటు తదుపరి చర్య నిమిత్తం ఫుడ్ సేఫ్టీ అధికారికి అప్పగించడం జరిగింది.వ్యాపారస్తులకు పోలీస్ వారి హెచ్చరిక ఆహార భద్రత విషయంలో అపరిశుభ్రంగా, కాలం చెల్లిన ఆహార పదార్థాలు విక్రయించినా, నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులపై చర్యలు తప్పవు, ప్రముఖ బ్రాండ్‌లను మార్పు చేసి విక్రయాలు చేస్తున్న నకిలీ వస్తువులపై నిఘా ఉంచాం. గడువు ముగిసిన ఆహార పదార్థాలను విక్రయిస్తే ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ యాక్ట్ 2006, 2011 రూల్స్, రెగ్యులేషన్స్ ప్రకారం నిబంధనలు పాటించని ఫుడ్ సేఫ్టీ శాఖ సహాయంతో వ్యాపారులపై చర్యలు తీసుకుంటాం. ఇట్టి దాడిలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ యం. రంజిత్ కుమార్, వి. దిలీప్ సబ్ ఇన్స్పెక్టర్ ఫుడ్ సేఫ్టీ అధికారి పి. వేణుగోపాల్ మరియు టాస్క్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ అభయాంజనేయ జన్మదిన వేడుకలు




నేరేడుచర్ల( మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ) :నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ని పాత నేరేడుచర్ల శ్రీ అభయాంజనేయ ఆలయంలో జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. శ్రీ అభయాంజనేయ స్వామివారికి పాలాభిషేకం, ఆకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తదనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. స్వామివారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో హిందూ పరిరక్షణ సమితి సభ్యులు, నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దొంగలించిన వ్యక్తులపై కేసు నమోదు

మన ప్రజా ప్రతినిధి / ఉమ్మడి వరంగల్ :డిప్యూటీ స్టేట్ టాక్స్ ఆఫీసర్ ఏ. శ్రీధర్ రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు. కేసు వివరాల్లోకి వెళితే ఎటువంటి అనుమతులు లేకుండా గూడ్స్ తరలిస్తున్నటువంటి లారీ నెంబర్ %ూ 05ఖూ% 6878 ని డిప్యూటీ స్టేట్ టాక్స్ ఆఫీసర్ సీజ్ చేసి వారి ఆధీనంలో పెట్టగా ఎవరూ లేని సమయంలో లారీ కి సంబంధించినటువంటి డ్రైవర్ కే. సతీష్ తండ్రి చంద్రయ్య కోదాడకు చెందిన వ్యక్తి ఓరుగల్లు పెట్రోల్ పంపు రోడ్డు నుండి ఏటువంటి సమాచారం, అనుమతులు లేకుండా ఈనెల 17 వ తారీఖున ఉదయం ఎటువంటి పెనాల్టీ చెల్లించకుండా దొంగతనంగా తీసుకెళ్లడం జరిగింది, దీనిపై కేసు



నమోదు చేసిన సుబేదారి పోలీసులు 72 గంటల్లో లారీని పట్టుకోవడం జరిగింది. మరియు డ్రైవర్ ని గురువారం రిమాండ్ కు తరలించారు. ఈ కేసు దర్యాప్తులో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ డి వి పని మరియు క్రైమ్ కానిస్టేబుల్ యం. ప్రభాకర్ ని అభినందించిన సుబేదారి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి

# వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిని కలిసిన రాజ భద్రయ్య

మన ప్రజా ప్రతినిధి /ఉమ్మడి వరంగల్ :టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిని టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య గురువారం హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజ భద్రయ్య ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిస్థితుల గురించి చర్చించారు. కాంగ్రెస్ పార్టీలో గత 30 సంవత్సరాల నుండి క్రీయాశీల రాజకీయాల్లో పని చేస్తున్నందుకు రాజ భద్రయ్యను జగ్గారెడ్డి ప్రశంసించారు. తనకు రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవి ఇప్పించుటకు సహకరించాలని రాజ భద్రయ్య జగ్గారెడ్డిని కోరగా తప్పక నామినేటెడ్ పదవి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కొరకు పనిచేసిన వారికి, ఎన్నికల సమయంలో



పదవులను త్యాగం చేసిన వారికి కాంగ్రెస్ అదీష్టానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పక తగిన పదవి ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బత్తుల మణిదీప్, కొండల్ రెడ్డి, దేవేందర్, కిరణ్ సాయి, శివ, బొడ్డు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత హక్కుల ఆత్మగౌరవమే ఈ దళిత రత్న అవార్డు

నేరేడుచర్ల( మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ) :నేరేడుచర్ల మండలం పత్తేపురం గ్రామానికి చెందిన అరే చిన్న సైదులు తెలంగాణ ఉద్యమకారుడు వారికి దక్కిన అరుదైన గౌరవమే దళిత రత్న అవార్డు దక్కిందిఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను దళిత హక్కుల ఆత్మగౌరవం కోసం పోరాటానికి గుర్తింపుగా దళిత రత్న అవార్డు అందుకున్నందుకు గాను నాకు చాలా గర్వకారంగా ఉందని కొన్ని సంవత్సరాలుగా దళిత బిసి ఎస్సీ, ఎస్టీ మైనారిటీ హక్కుల కోసం అలాగే పేదల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తూన్న నా యొక్క సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డు తో నన్ను సత్కరించడం నాకు చాలా సంతోషంగా ఉందని అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు సికింద్రాబాద్ ప్యారడైజ్ లోని క్లాసిక్ గార్డెన్ లో అవార్డుని నాకు



ఇచ్చినందుకుగాను వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ప్రతి పేద మైనార్టీ దళితుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ ప్రతి ఒక్కరి గౌరవాన్ని కాబోయే రోజుల్లో ఆ మహనీయుల బాటల్లో ముందుకు నడుస్తూ ఇంకా ఎన్నో గొప్ప కార్యక్రమాలను ఉద్యమాలు చేస్తానని వారు కొనియాడారు.

# సహాయం అందజేసిన యువ నాయకుడు సంద్రు

మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 22:చేగుంట మండలం ఉల్లితిమ్మాపి పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దయ్యాల పెద్ద నర్సింలు మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు 50కేజీ ల బియ్యం అందచేసిన కాంగ్రెస్ యూవ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ ఈ కార్యక్రమంలో ఉల్లితిమైపల్లి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు రాజకుమార్,.పుట్ట రాకేష్,ఆగం, నల్ల కిషన్,,సురేష్,మహేష్,లచాయ్య, రామ చంద్రం,చంద్రం,నగరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# కాజీపేట జంక్షన్ ను డివిజన్ గా ప్రకటించాలి

-కాజీపేటను మల్టీ మోడల్ రైల్వే స్టేషన్ గా అభివృద్ధి చేయాలి
-ఫాతీమ ఆర్ ఓ బి, కాజీపేట బస్టాండ్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలి
-కాకతీయ చారిత్రాత్మక కళ ఉట్టిపడేలా వరంగల్ రైల్వే స్టేషన్ ను ఏర్పాటు
-వరంగల్ రైల్వే స్టేషన్ పునః ప్రారంభోత్సవ కార్యమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



మన ప్రజా ప్రతినిధి / ఉమ్మడి వరంగల్ :ఉత్తర, దక్షిణ భారతానికి ముఖ ద్వారంగా, రాష్ట్రంలో రెండో అతి పెద్ద రైల్వే జంక్షన్ అయిన కాజీపేట జంక్షన్ ను రైల్వే డివిజన్ గా ఏర్పాటు చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. గురువారం వరంగల్ రైల్వే స్టేషన్ పునః ప్రారంభోత్సవ కార్యమానికి కేంద్ర సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ



ప్రకాష్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు, ఎంపీ లతో కలసి వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య హాజరైన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ...ఈ రోజు వరంగల్ ప్రజలకు ఒక శుభదినం అన్నారు. కాకతీయ చారిత్రాత్మక కళ ఉట్టిపడేలా వరంగల్ రైల్వే స్టేషన్ ను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. ఇది నిత్యం ఇక్కడ రాకపోకలు సాగించే వేలాది మంది ప్రయాణికులకు మౌలిక వసతుల కల్పనతో పాటు, ఆహ్లాదాన్ని పంచుతుందన్నారు. వరంగల్ రైల్వే స్టేషన్ లో ప్రధానంగా ఎస్కలేటర్లు, విశాలమైన పాద చారుల వంతెన, కళాత్మక శిల్పాలు, విశాలమైన ప్రాంగణం ఇతర వసతులు కల్పించడం జరిగిందన్నారు. అమృత్ భారత్ రైల్వే స్టేషన్ అభివృద్ధిలో భాగంగా కాజీపేట రైల్వే స్టేషన్ లో ప్రస్తుతం 40 శాతం మాత్రమే పనులు పూర్తయ్యాయి అన్నారు. త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రయాణికులకు అందు బాటులోకి తీసుకురావలన్నారు. కాజీపేటను మల్టీ మోడల్ రైల్వే స్టేషన్ గా అభివృద్ధి చేయాలని కోరారు. ఫాతీమ ఆర్ ఓ బి, కాజీపేట బస్టాండ్ పనులు వేగంగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, రైల్వే అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఒంటెద్దు నరసింహారెడ్డి పై ఘాట్ విమర్శలు

**బిఆర్ఎస్ నాయకులు ఒంటెద్దు నరసింహారెడ్డి తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి మీద మీడియా ముఖంగా చేసిన వ్యాఖ్యలను, ప్రకటనను తీవ్రంగా ఖండిస్తున్నాం.**

**తన్నీరు మల్లికార్జునరావు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు**



మన ప్రజాప్రతినిధి (హుజూర్ నగర్):పది సంవత్సరాలలో లక్షల కోట్లతో ప్రాజెక్టుల పేర్లు చెప్పి కమిషన్లు దండుకున్న బి.ఆర్.ఎస్ ప్రభుత్వం వారు నిర్మించిన ప్రాజెక్టుల ద్వారా ఒక్క ఎకరానికి కూడా సరిగ్గా సాగునీరు అందియ్యలేదని, కమిషన్ల కోసం కట్టుకున్న కాలేశ్వరం ప్రాజెక్టు మన కళ్ళ ముందే కుప్పకూలిందని.. బి. ఆర్.ఎస్ ప్రభుత్వంలో సాగునీటి రంగంలో జరిగిన తప్పిదాలను సంబంధిత శాఖల ద్వారా సరి చేయుటకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మాత్యులుగా కెప్టెన్ నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు అహర్నిశలు కృషి చేస్తున్న విషయం ప్రజలందరూ గమనిస్తున్నారని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో లేనంత వరి ధాన్యం దిగుబడి తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా దిగుబడి జరిగి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానంలో ఉంచడంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి పాత్ర చాలా అమోఘమని.ప్రతి పేదవాడు ధనవంతుల్లా భోజనం చేయాలని రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ లో 6 కేజీల సన్న బియ్యం పంపిణీ చేస్తూ దేశస్థాయిలో ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు మంచి గుర్తింపు తెచ్చుకున్నారని,పది సంవత్సరాలు పాలించిన కే.సీ.ఆర్ ప్రభుత్వం కమిషన్ల కోసం తప్ప.. సామాన్య ప్రజల అవసరాలకు ఉపయోగపడే ఎటువంటి పథకాలను ముందుకు తీసుకు రాలేదని.వారి పార్టీ కార్యకర్తలను పరామర్శించడానికి వచ్చిన ఒంటరి నరసింహారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని విమర్శిస్తే జనంలో ఏదో గొప్ప వాళ్ళు చిత్రీకరించుకోవాలని అనే ఉద్దేశంగా మైకులు కనపడగానే ఒంటెద్దు నరసింహారెడ్డి మాట్లాడుతున్నారని సూర్యుని మీద ఉమ్ము వేస్తే తిరిగి వచ్చి ఉమ్ము వేసిన వారి మీదనే పడుతుందని ఒంటెద్దు నరసింహారెడ్డి గుర్తుంచుకోవాలని. మరోసారి గౌరవ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి మీద ఆ సందర్భంగా ప్రేలాపాలను చేస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు సహించారని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున రావు గారు తెలియజేసినారు.

# నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం



మనప్రజాప్రతినిధి//చేగుంట మే 22:తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల కాంగ్రెస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత శాఖ మంత్రి సీతక్కలకు ఆయన కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలిపారు. సర్పంచుల పదవీకాలం మూడు సంవత్సరాల ముందు నుండి బిల్స్ రాక చాలా ఇబ్బంది పడ్డారని గత ప్రభుత్వంలో స్థానిక సంస్థలకు గౌరవం లేకుండా ఇష్టానుసారంగా ఎప్పుడు చూసినా ఎస్టిఓ ఫ్రీజింగ్, మాత్రమే ఉండేదని చాలా ఇబ్బంది పడ్డ సర్పంచులకు ఈ ప్రభుత్వం ఊరటనిస్తూ నూటయాభై, కోట్ల రూపాయలను విడుదల చేసిందని దాదాపు పదివేల పెండింగ్ బిల్లులను క్లియర్ చేసినట్లు నవీన్ కుమార్ తెలిపారు. గ్రామ స్వరాజ్యం బలపడే విధంగా గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించి ఎంతో ఊరటను ఇచ్చారని ఈ సందర్భంగా కొనియాడారు. గత ప్రభుత్వంలో సర్పంచుల పదవీ కాలానికి మూడు సంవత్సరాల నుండి అనేక ఇబ్బందులకు గురిచేసారని కొంతమంది సర్పంచులు ఆత్మహత్యలకు కారణమయ్యారని గత ప్రభుత్వాన్ని విమర్శించారు. ఎన్నో సందర్భాల్లో మాజీ సర్పంచులు తమ గోడు ఆవేదన నిత్యం వెల్లబోసుకునే వారని కాంగ్రెస్ ప్రభుత్వం వారి బాధలను అర్థం చేసుకొని నిధులు విడుదల చేసిందని నవీన్ కుమార్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఆంజనేయులు గౌడ్ డిసిసి అధ్యక్షులు మెదక్, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

# వరంగల్ కు మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం [ఎం.ఓ.యూ]



మన ప్రజా ప్రతినిధి /ఉమ్మడి వరంగల్ :కాకతీయ ఇన్నిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, వరంగల్ (కిట్స్ డబ్ల్యూ) కోయంబత్తూరు లోని ఎంటూ టెక్నాలజీ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీతో ఎం.ఓ.యూ. కిట్స్ డబ్ల్యూ క్యాంపస్ లోని కమిటీ హాల్లో కుదుర్చుకున్నారు అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు.వరంగల్ లోని కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్) కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (నెట్వర్క్స్- సిఎస్ఎన్) విభాగం వారు తమిళనాడు లోని బహుళజాతి కంపెనీ ఎంటూ టెక్నాలజీ సొల్యూషన్స్ ఇండియా, ప్రై. లిమిటెడ్తో ఒక అవగాహన ఒప్పందం (ఎం.ఓ.యూ )పై సంతకం చేసింది. నిర్వహణ, సాఫ్ట్వేర్ సేవలు, అధ్యాపకులు మరియు విద్యార్థులకు శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం వంటి వివిధ సేవలను అందించే కొత్త టెక్నాలజీ సర్వీస్ ప్రొవైడర్ను పరిచయం చేయడానికి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి అన్నారు. ఈ చొరవకు మరియు ఒక అవగాహన ఒప్పందం కుదుర్చు కున్నందుకు ఎంటూ టెక్నాలజీ సొల్యూషన్స్ ఇండియా వ్యవస్థాపకుడు మరియు డైరెక్టర్ మూర్తి కోనగరాజ్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కోయంబత్తూరు లోని ఎంటూ టెక్నాలజీ సొల్యూషన్స్ ఇండియా, ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు మరియు డైరెక్టర్ మూర్తి కోనగరాజ్ మాట్లాడుతూ, మా కంపెనీ ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్ డొమైన్లలో అత్యుత్తమ ఉత్పత్తులు, ఎండ్ టు ఎండ్ సొల్యూషన్స్ మరియు సేవలను అందిస్తుందని అన్నారు. మా నినాదం బిల్డ్ వి మేక్, ఎంతు టెక్ నాయకుల బృందం ద్వారా పని ప్రవహిస్తుంది. ఇది అధిక ప్యాకేజీ ఉపాధి కోసం విద్యార్థి సమాజంలో ఆవిష్కరణ, వ్యవస్థాపకత మరియు సామర్థ్య నిర్మాణాన్ని ప్రోత్సహిస్తుంది అని తెలిపారు. కిట్స్ వరంగల్ కు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మరియు ఎంటూ టెక్నాలజీ సొల్యూషన్స్ ఇండియా వ్యవస్థాపకుడు మరియు డైరెక్టర్ అయిన మూర్తి కోనగరాజ్ ఒక అవగాహన ఒప్పందాన్ని మార్చుకున్నారు. ఈ చొరవ పరిశ్రమ ఆధారిత సాంకేతిక నైపుణ్యాలతో విద్యార్థులను సన్నద్ధం చేయడం ద్వారా వారి ఉపాధి సామర్థ్యాన్ని పెంచుతుందని డాక్టర్ కె. అశోక రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎం.పి.%ఓ% కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు కోశాధికారి పి. నారాయణ రెడ్డి మరియు అదనపు కార్యదర్శి, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఎంటూ టెక్నాలజీ సొల్యూషన్స్ ఇండియా వారితో ఎం.ఓ.యూ కుదుర్చుకున్నందుకు ప్రిన్సిపాల్ ని అధ్యాపకులను అభినందించారు. ఈ వేడుక విజయ వంతమైందని వరంగల్ కమ్యూనిటీ సభ్యులతో పాటు డీన్ ప్రొఫెసర్ కె. వేణుమాధవ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (నెట్వర్క్స్- సిఎస్ఎన్) విభాగం అధిపతి ప్రొఫెసర్. వి. శంకర్, ఇండస్ట్రీ ఇన్నిట్యూట్ ఇంటరాక్షన్ సెల్, ఇంటర్న్షిప్లు మరియు ఎం.ఓ.యూ ల ఇన్చార్జ్ ప్రొఫెసర్, డాక్టర్ జి. రఘోత్తమ్ రెడ్డి, 13సి మరియు ఎం.ఓ.యూ ల ఫ్యాకల్టీ ఇన్చార్జ్ డాక్టర్ జి. సునీల్ కుమార్, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, పి.ఆర్.ఓ డా. డి. ప్రభాకరా చారి, అన్ని డీన్లు, ఫ్యాకల్టీ మరియు సిబ్బందితో సహా ఎంటూ టెక్నాలజీ సొల్యూషన్స్ బృందం ప్రశంసించింది.

# డబ్బులతో జల్సాలు చేస్తున్న వ్యక్తి అరెస్ట్




మన ప్రజా ప్రతినిధి /ఉమ్మడి వరంగల్ :వివరాల్లోకి వెళితే సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ ముత్యాల మురళి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు వేణుముద్దుల సతీష్ రెడ్డి తండ్రి జనార్దన్ రెడ్డి అనే వ్యక్తి పల్లగుట్ట స్టేషన్ తాను తాళ్లపల్లి ప్రవీణ్ తో కలిసి నకిలీ బంగారాన్ని నిజమైన బంగారంగా నమ్మిస్తూ ముత్తూట్ మినీ ఫైనాన్స్ మరియు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లాంటి బ్రాంచీలలో బంగారాన్ని తాకట్టుబెట్టి వచ్చిన డబ్బులతో జలసాలు చేస్తున్నారు. ఈ నకిలీ బంగారం గుర్తించడానికి వీలుకాకుండా పైన మందపాటి బంగారం పూత పోయబడి లోపల సీసంతో నింపబడి ఉంటుంది. ఇటువంటి నకిలీ బంగారాన్ని సాధారణ తనిఖీలలో గుర్తించడం కష్టంగా మారడంతో వీరు తాకట్టు పెట్టి వచ్చిన డబ్బులతో జీవనం సాగిస్తున్నారు. ఇట్టి విషయంపై కేసు నమోదు చేసిన సుబేదారి సిఐ సత్యనారాయణ రెడ్డి వారి టీం తో దీంట్లో ప్రధాన నిందితుడైన తాళ్లపల్లి ప్రవీణ్ ని అరెస్టు చేసి గురువారం రిమాండ్ కు తరలించడం జరిగింది. ఈ కేసు దర్యాప్తులో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన ఎస్ఐ మహేందర్ రెడ్డి మరియు క్రైమ్ కానిస్టేబుల్ ప్రభాకర్ లని అభినందించిన ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి.

# ఎల్కతుర్తిలో ఆపరేషన్ సిందూర్ తిరంగా యాత్ర




మన ప్రజా ప్రతినిధి / ఉమ్మడి వరంగల్ :సబ్ ఆపరేషన్ సిందూర్ కార్యక్రమం నందు ఎస్సార్ యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఎలకతుర్తి పోలీస్ స్టేషన్ నుండి ఎలకతుర్తి సర్కిల్ వరకు గొప్ప తిరంగా యాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమం దేశభక్తి, జాతీయ ఏకతను ప్రోత్సహించడం మరియు భారత జవాన్ల వీరత్వాన్ని స్మరించడానికి చేపట్టబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. ఆర్ అర్చన రెడ్డి, రిజిస్ట్రార్, ఎస్సార్ యూనివర్సిటీ హాజరయ్యారు. ఇతర గౌరవఅతిథులుగా డా. జి. భూపాల్ రాజ్, డీన్, వ్యవసాయ విభాగంబీ డా. అవ్వ సుధాకర్, డీన్, స్టూడెంట్ వెల్ఫేర్బీ డా. కె. రవీందర్, ఎన్ ఎస్ ఎస్ కో..ఆర్డినేటర్బీ మరియు ఎస్పై ప్రవీణ్ కుమార్, ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఎస్సార్ యూనివర్సిటీకి చెందిన ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు జాతీయ జెండాతో ర్యాలీలో పాల్గొని, దేశ భక్తిని చాటే నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమం స్థానిక ప్రజల నుండి మంచి స్పందన పొందింది. మరియు యువత దేశ నిర్మాణంలో ఎలా కీలక పాత్ర పోషించ గలరో స్పష్టంగా చూపించింది. విశ్వ విద్యాలయాధికారులు ఈ కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ టీం మరియు వాలంటీర్ల శ్రమను అభినందించారు.

# ఎన్కౌంటర్లపై విచారణ జరిపించాలి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్ :ఇఫ్టూ జాతీయ కన్వీనర్ షేక్ షావలి డిమాండ్ సిపిఐ(మావోయిస్టు) పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు, జంగ్ పత్రిక సంపాదకులు నవీన్ తో పాటు మరో 25 మంది చత్తీస్ ఘడ్, నారాయణ పూర్, అబూజ్ మడ్ ఎన్కౌంటర్లో హతమైనట్లు జరుగుతున్న ప్రచారంలో దేశంలోని మేదావులు, హక్కుల నేతలు పలు సందేహాలు వ్యక్తం చ్ఛేస్తున్న క్రమంలో ముమ్మాటికీ ఇవి భూటకపు ఎన్కౌంటర్లతో జరిగిన రాజకీయ హత్యలేనని ఇఫ్టూ జాతీయ కన్వీనర్ షేక్ షావలి స్పష్టం చేశారు. వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిచే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నంబాల కేశవరావు మృతిపై దేశ ప్రధాని నరేంద్రమోడీ మావోయిస్టులపై సాదించిన అతిపెద్ద విజయంగా కీర్తించడాన్ని ఖండించారు. పహల్గాం దాడికి పాల్పపడిన ఉగ్రవాదులకు, మధ్యభారత దేశంలో గత 16 నెలలుగా వందలాదిమంది ఆదివాసులను పొట్టన పెట్టుకున్న వారికి తేడా ఏమిటో? దేశాన్ని ఏలుతున్న పాలకులకే తెలియాలని అన్నారు. ఈదేశ పౌరులైన ఆదివాసులను పరాయి దేశ దురాక్రమణ దారులపై జరుపుతున్నట్లు వరుస దాడులతో జీవించే హక్కును కాలరాయడం అప్రజాస్వామికం. అమానుషం అన్నారు. అటవీ, ఆదివాసి హక్కుల రక్షణ కొరకు పోరాడుతున్న మావోయిస్టులు శాంతి చర్చలకు సిద్ధమని పలుమార్లు ప్రకటించినప్పటికి, ఆపరేషన్ కగార్ పేరుతో హత్యాకాండ వైపే మొగ్గుచూపడాన్ని దేశంలోని ఇంకా నోరు విప్పని మేదావులు, బుద్ధిజీవులు, రాజకీయ పార్టీలు, హక్కుల నేతలు, అభ్యుదయ, భారత రాజ్యాంగ పరిరక్షణ అంబేద్కరిస్టులు వెంటనే స్పందించి, ఖండించాలని కోరారు. ఆపరేషన్ కగార్ ను వెంటనే ఎత్తివేసి, శాంతి చర్చలకు డిమాండ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. మధ్య భారతదేశ ఆదివాసి ప్రజల మనుగడనను, అడవిలోని జీవరాశులను, పర్యావరణాన్ని దెబ్బతీసే కుట్రపూరితమైన చర్యలను సంఘటితంగా ఎదుర్కనవలసిన అవసరం నేడు సామాజిక బాధ్యత కలిగిన ప్రతిపౌరుడిపై ఉన్నదని పేర్కొన్నారు.

మన ప్రజాప్రతినిధి దినపత్రిక

శుక్రవారం,మే 22 2025



# విద్యుత్ షాక్ తో యువకుడి మృతి



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక , చేర్యాల, జనగామ నియోజకవర్గం :బచ్చన్నపేట మండల కేంద్రంలోని గోపాల్ నగర్ గ్రామంలో విద్యుత్ షాక్ తో యువకుడు మృతి చెందాడు, ఈ విషయం తెలిసిన పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు వివరాల్లోకెళితే గత కొన్ని సంవత్సరాలుగా విద్యుత్ అధికారులకు, ప్రజాప్రతినిధులకు, ప్రజాపాలనలో గోపాల్ నగర్ గ్రామ నిరుపేద ప్రజలు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకున్న నాధుడే లేకపోయాడు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేకి ఎన్నో వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది నేడు ప్రజా పాలనలో కూడా దరఖాస్తు చేసుకోగా దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు ఈ విద్యుత్తు లైను తొలగించాలి అంటే సుమారు మూడు లక్షల ఇరవై రెండు వేల, రూపాయల ఖర్చు అవుతుందని ఎస్టిమేషన్ స్టేట్మెంట్ విద్యుత్ అధికారులు ఇచ్చారు అంత డబ్బులను ఇచ్చుకునే పరిస్థితిలో ఇక్కడ కాలివాసులు లేరు అంత డబ్బు కట్టలేక కరెంటుతో భయపడుతూ జీవనం కొనసాగిస్తున్నారు ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి ఇట్టి ప్రమాదకరమైన విద్యుత్తు లైను ఇక్కడి నుంచి తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడాలని వారు కోరారు

# రవీంద్రనాయక్‌ను కలిసిన ఎన్ బి ఎం ఐ నాయకులు

మనప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జిల్లా :మాజీ పార్లమెంట్ సభ్యుడు ( ఎంపీ) రవీంద్రనాయక్ ను ఎన్ బి ఎం ఐ ప్రతినిధుల బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సమావేశంలో ఎస్టీ రిజర్వేషన్ల ప్రస్తుత స్థితిగతులు, వాటి అమలులో ఎదురవుతున్న సవాళ్ళు తదితర అంశాలపై విశ్లేషణాత్మకంగా చర్చించబడింది.తమ సమాజ అభివృద్ధికి సంబంధించి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై రవీంద్రనాయక్ గారు విలువైన సూచనలు చేశారు. సమాజానికి న్యాయసమ్మతమైన రిజర్వేషన్లు లభించేలా అవసరమైన రాజకీయం, సామాజిక చొరవలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా



రవీంద్ర నాయక్ తమ అనుభవాలను పంచుకుంటూ, యువత ముందుకు రావాలని, చట్టబద్ధంగా హక్కులను సాధించేందుకు ఐక్యంగా పోరాడాలని సూచించారు.ఈ భేటీ సామాజిక న్యాయం సాధనకు ఒక మైలురాయిగా నిలుస్తుందని ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ బంజారా మిషన్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ నాయక్, నేషనల్ బంజారా మిషన్ ఇండియా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు రవి రాజ్ రాథోడ్, మురళి నాయక్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# భాగ్యరెడ్డి వర్మ జయంతి



మనప్రజాప్రతినిధి//జవహర్ నగర్ :నివాళి అర్పించిన కమిషనర్ వసంత జవహర్ నగర్ మునిసిపల్ కార్యలయం నందు శ్రీ భాగ్య రెడ్డి వర్మ గారి జయంతి వేడుకలు కమీషనర్ ఎన్ వసంత ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ డిఇ మాధవ చారి, మునిసిపల్ మేనేజర్ నగేష్ బాబు , ఆర్ ఓ వెంకటేశం , జూనియర్ అసిస్టెంట్ లు, వార్డు ఆఫీసర్స్, అకౌంటెంట్ లు మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మద్దూరు ఎస్సై,పోలీస్ సిబ్బంది, శ్రమదానం



మన ప్రజాప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :ప్రమాదాల నివారణలో భాగంగా రేబర్తి గ్రామ శివారులో వల్లంపట్ల వెళ్లే దారిలో రోడ్డు పక్కన ఉన్న బావిని మట్టితో పూడ్చివేసిన మద్దూర్ పోలీసులు, మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్, పోలీస్ సిబ్బందితో కలిసి రెబర్తి గ్రామ శివారులోని వల్లంపట్ల వెళ్ళు దారిలో రోడ్డుకు పక్కనే ప్రమాద స్థితిలో ఉన్న కాలకోటి నర్సింహా రెడ్డి యొక్క వ్యవసాయ బావిని పూడిపించడం జరిగినది. రోడ్డు పక్కనుండి వెళ్లి తెలిసి తెలియక ఎవరైనా అందులో పడి మరణించే అవకాశం ఉన్నందున ప్రమాదాల నివారణలో భాగంగా వ్యవసాయ బావిని పూడ్చివేయడం జరిగిందని తెలిపారు. ఈ పనిని చూసిన గ్రామస్తులు ఎస్సై ని మరియు పోలీస్ సిబ్బందిని అభినందించారు

# జిల్లా కలెక్టర్ గౌతమ్ కి వినతి పత్రం



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జిల్లా :మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నిర్మించడానికి స్థలం కేటాయించాలని అంతాయిపల్లి లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గౌతమ్ గారికి వినతి పత్రం అందజేసిన,టిపిసిసి ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ,మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి ,కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి బండి రమేష్ ,కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి , మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ ,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రిజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్,తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# శ్రమజీవుల పక్షాన సీపీఐ రాజీలేని పోరాటం




మనప్రజాప్రతినిధి//చేర్యాల : శ్రమజీవుల పక్షాన నిలబడి సీపీఐ రాజీలేని పోరాటం చేస్తుందని, అసంఘటిత రంగాలలో పని చేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి కార్మిక వర్గాన్ని ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. గురువారం చేర్యాల మండలంలోని రాంపూర్ గ్రామ శాఖ సీపీఐ రెండవ మహాసభకు బండారి సిద్దయ్య అధ్యక్షతన నిర్వహించగా ఈ సభకు అందె అశోక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకపోవడం వల్ల కార్మికులకు భద్రత కరువైందన్నారు. కష్టాన్ని నమ్ముకుని ప్రజా పంపిణీ వ్యవస్థను ముందుకు తీసుకు పోవడంతో హమాలీ కార్మికుడే కీలకమని అన్నారు. కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం ఏఐటీయూసీ దేశ వ్యాప్తంగా పోరాడుతుందన్నారు. శ్రమజీవులకు ఏ కష్టం వచ్చినా కష్ట జీవుల కమ్యూనిస్టు పార్టీగా సీపీఐ నాటి నుండి నేటి వరకు అండగా నిలబడుతూ వంద సంవత్సరాల చరిత్ర కలిగిన గొప్ప పార్టీ సీపీఐ అని అన్నారు. విద్యార్థి, యువజన, కార్మిక, కర్షకులు ఎదుర్కొంటున్న అనేక సమస్యపై ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిరుస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతుందన్నారు. గ్రామంలో ఉన్న బీటీ రోడ్డు ద్వంసమై ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రమాదాలకు గురైన అనేక సంఘటనలు ఉన్నాయన్నారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఆకునూర్ నుండి రాంపూర్, నర్సాయపల్లి వయా చేర్యాల వరకు డబుల్ బీటీ రోడ్డు మంజూరు చేయాలన్నారు. రాంపూర్ నుంచి కొత్త దొమ్మాట క్రాస్ రోడ్డు వరకు బీటీ రోడ్డు నిర్మించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గ్రామానికి ఉదయం సాయంత్రం పూట బస్సు సౌకర్యం కల్పించాలని అధికారులను కోరారు.రాంపూర్ గ్రామ శాఖ కమిటీ ఎన్నికసీపీఐ గ్రామ కార్యదర్శిగా బండారి నర్సయ్య, సహాయ కార్యదర్శులుగా మలిపెద్ది నాగభూషణం, బండారి కనకయ్య, కోశాధికారిగా రంగు శంకర్, సోషల్ మీడియా అధ్యక్షునిగా చెట్టే అనిల్, ప్రచార కార్యదర్శిగా బండారి నర్సింహులు, ఎన్నికయ్యారు.

# మంత్రులను కలిసిన హుజూర్ నగం మార్కెట్ కమిటీ పాలక వర్గం



మన ప్రజాప్రతినిధి(హుజూర్ నగర్):తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని మంత్రి ఉత్తమ్ నివాసంలో గురువారం రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావును హుజూర్ నగర్ వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ ముఖ్ మరియు పాలకమండలి సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ హుజూర్ నగర్ వ్యవసాయ మార్కెట్లో రైతులకు కావాల్సిన అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు. మఠంపల్లి మండలంలో కోల్డ్ స్టోరేజీ మరియు పశువుల సంత ఏర్పాటుతో పాటుగా మిగతా మండలాల్లో రైతులకు అవసరమైన నూతన గోదాంల నిర్మాణానికి హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో మార్కెట్ కమిటీ సభ్యులు ముత్యాలంపాటి నాగుల్ మీరా, బాతుల సైదిరెడ్డి, తోడేటి శ్రీనివాసరావు, మొదాల వెంకన్న, లచ్చిమల్ల నాగేశ్వర్ రావు, నట్టే జానకిరాములు, భూక్యా రాయ్ సాయి, చెక్కర వెంకటరెడ్డి, మట్టపల్లి వెంకటనారాయణ, గుండా శ్రీనివాసరావు తదితరులున్నారు

# గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించడం పట్ల హర్షం



మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ: –కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు – మహదేవుని శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత శాఖ మంత్రి సీతక్కలకు ఆయన కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలిపారు. సర్పంచుల పదవీకాలం మూడు సంవత్సరాల ముందు నుండి బిల్స్ రాక చాలా ఇబ్బంది పడ్డారని గత ప్రభుత్వంలో స్థానిక సంస్థలకు గౌరవం లేకుండా ఇష్టానుసారంగా ఎప్పుడు చూసినా ఎస్టిఓ ఫ్రీజింగ్ మాత్రమే ఉండేదని చాలా ఇబ్బంది పడ్డ సర్పంచులకు ఈ ప్రభుత్వం ఊరటనిస్తూ నూటయాభై, కోట్ల రూపాయలను విడుదల చేసిందని దాదాపు పదివేల పెండింగ్ బిల్లులను క్లియర్ చేసినట్లు మహదేవుని శ్రీనివాస్ తెలిపారు. గ్రామ స్వరాజ్యం బలపడే విధంగా గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించి ఎంతో ఊరటను ఇచ్చారని ఈ సందర్భంగా కొనియాడారు. గత ప్రభుత్వంలో సర్పంచుల పదవీ కాలానికి మూడు సంవత్సరాల నుండి అనేక ఇబ్బందులకు గురిచేసారని కొంతమంది సర్పంచులు ఆత్మహత్యలకు కారణమయ్యారని గత ప్రభుత్వాన్ని విమర్శించారు. ఎన్నో సందర్భాల్లో మాజీ సర్పంచులు తమ గోడు ఆవేదన నిత్యం వెల్లబోసుకునే వారని కాంగ్రెస్ ప్రభుత్వం వారి బాధలను అర్థం చేసుకొని నిధులు విడుదల చేసిందని మహదేవన్ శ్రీనివాస్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కొమ్మూరి ప్రతాపరెడ్డి(డిసిసి అధ్యక్షులు జనగాం) కి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

# బచ్చన్నపేట మండలంలో వడ్ల కొనుగోలు తొంబై శాతం పూర్తి




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక , చేర్యాల, జనగామ నియోజకవర్గం : ఇంచార్జ్ ఎమ్మార్వో ఫణి కిషోర్ బచ్చన్నపేట మండలంలోని గ్రామాలలో వడ్ల కొనుగోలు తొంబై శాతం పూర్తయినట్లు బచ్చన్నపేట ఇంచార్జ్ ఎమ్మార్వో ఫణి కిషోర్ తెలిపారు వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా ఉన్న వర్షాలు పడుతున్న వడ్ల కొనుగోలు ఆపడం లేదని రెండు మూడు గ్రామాలు తప్ప మిగతా గ్రామాల్లో పూర్తయిందని ఆ గ్రామాల్లో కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని ఆయన తెలిపారు అలాగే రేషన్ కార్డు విషయంలో కూడా మా సిబ్బంది పగలు రాత్రి తేడా లేకుండా పనిచేస్తున్నారని బచ్చన్నపేట మండలంలో కొత్తగా నాలుగు వేల రేషన్ కార్డులు నమోదయ్యాయని ఇతర కార్డులలో పేర్లు క్యాన్సిలేషన్ చేయమని దరఖాస్తు చేసుకోగా ఆ ప్రక్రియను కూడా పూర్తి చేస్తున్నామని తెలిపారు ప్రజలు తమకు ఎలాంటి సమస్య ఉన్న ఎమ్మార్వో కార్యాలయానికి వచ్చి పరిష్కరించుకోవచ్చని ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు



# అంతక్రియలో పాల్గొన్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 22: చేగుంట మండలంలో రుక్మ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ స్వప్న,అంజిరెడ్డి వాళ్ళ అమ్మ,బస్కి రత్నమ్మ, మరణించిన విషయం తెలుసుకొని వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులు పరామర్శించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి. ఈ కార్యక్రమం లో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నారాయణ రెడ్డి, రాజి రెడ్డి బాణాపురం కృష్ణారెడ్డి,డిశ్ రాజు, తదితరులు ఉన్నారు

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



లింగాల //ప్రజా ప్రతినిధి రిపోర్టార్ (అంజి):లింగాల మండల వ్యాప్తంగా జై హనుమాన్ నామస్మరణతో మార్మోగిన ఆలయాలు హనుమాన్ జయంతి సందర్భంగా మండలంలోని ప్రతి గ్రామంలోను ఆధ్యాత్మిక శోభ నెలకొంది. ఎగువపల్లి దిగువపల్లి గ్రామాలలో అయితే తెల్లవారుజామున హనుమంతుడికి ఆకుపూజా నిర్వహించి విఘ్నేశ్వర పూజతో వేడుకలకు అంకురార్పణ చేశారు. మొదటిగా అంజనకు ఇష్టమైన అరటిపండ్లు అలాగే వడపప్పు పానకం హనుమకు నివేదించారు. బెల్లం శనగలు బూందీ లడ్డు కూడా హనుమంతుడికి ప్రీతికరమైన ప్రసాదాలతో ఘనంగా పూజలు నిర్వహించడం జరిగింది ఇక్కడే కాకుండా మండల వ్యాప్తంగా ఉన్నటువంటి హనుమతుండి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రత్యేక పూజలు, మొక్కులు చెల్లించుకుంటూ భక్తులు ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. అంజన్న ఆలయానికి భక్తజనంతో పోటెత్తింది.హనుమాన్ జయంతి వేళ ఆలయాలు జై హనుమాన్ నామస్మరణతో మార్మోగాయి. తెల్లవారుజాము నుంచే ఆలయాల్లో బారులు తీరిన జనం, ప్రత్యేక పూజలతో మొక్కులు తీర్చుకున్నారు. హనుమాన్ భక్తులు, దీక్షాపరులు కాలినడకన ప్రసిద్ధి చెందిన ఆంజనేయ స్వామి ఆలయాలకు కాలినడకన చేరుకుని ముడుపులు చెల్లించుకున్నారు. ఉత్సవాల సందర్భంగా వేకువజాము నుంచే స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీక్షాపరులు ఆలయానికి చేరుకుని స్వామివారి సన్నిధిలో దీక్షా విరమణ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు ఉదయం నుంచి నిర్వహించడం జరిగింది వచ్చిన భక్తులందరూ అన్న ప్రసాదాల స్వీకరించడం జరిగింది ఇలా ప్రతి ఏటా హనుమాన్ జయంతి వేడుకలు జరుపుకోవడం వల్ల వర్షలు బాగా పడి పంటలు బాగా పండుతాయాని మా ఆశ అంటూ గ్రామ ప్రజలు చెప్పుకొచ్చారు

# సూరారం గ్రామం దుర్వాసనతో నిండిన మురికి కాలువలు



సదాశివపేట మే 22 (మన ప్రజాప్రతినిధి): సంగారెడ్డి జిల్లా సదాశివాపేట మండలం సూరారం గ్రామంలో ప్రతీ గల్లీ ప్రాంతంలో మురికి కాలువల నుండి దుర్వాసన రావడం దోమలు సంచరిస్తున్నాయని వెంటనే మురికి కాలువలను శుభ్రం చేయాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు బెరద రాకుండా బీజింగ్ పౌడర్ సక్రమంగా చల్లాలని గ్రామస్తులు కోరుతున్నారు

# వైభవోపేతంగా గంగాధర క్షేత్రంలో సప్తమవార్షికోత్సవం



మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 22 మే:ఇల్లంతకుంట మండల కేంద్రంలో శ్రీ గంగాధర క్షేత్రంలో "సప్తమ వార్షికోత్సవం" సంధర్భంగా నవచండీ మహాయాగ సహీత శతరుద్రాభిషేకము. ఈ సంధర్భంగా ఆలయాన్ని సుందరంగా తయారు చేశారు. స్పటిక లింగానికి అభిషేకం నిర్వహించారు. వినాయకుడికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శతరుద్రాబీషేకం, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మూగు నాగరాజు శర్మ, వేద పండితులు, భక్తులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో మామిళ్ళపల్లి కృష్ణయ్య




సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మే 22:–కిష్టారం సొసైటీ అధ్యక్షుడు సంతాప సభ ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండల పరిధిలోని కిష్టారం గ్రామానికి చెందిన సొసైటీ అధ్యక్షుడు మామిళ్ళపల్లి కృష్ణయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినారు. ఆయన మృతికి గురువారం సంతాప సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు,డైరెక్టర్లు హాజరై ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ని ఎ ా ళ ు ల ు అర్పించినారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో పుట్టి, వ్యవసాయం చేసుకుంటూ, అంచలంచెలుగా ఎదిగి, అనంతరం వ్యాపారంపై దృష్టి సారించి,ఉన్నత స్థితికి చేరుకున్న మామిళ్ళపల్లి కృష్ణయ్య సమాజ సేవ చేయాలనే దృక్పథంతో, తాను సంపాదించిన దాంట్లో కొంతమేరకు ప్రజలకు సేవ రూపంలో అందించాలనే ఉద్దేశంతో రాజకీయ రంగ ప్రవేశం చేశారు. తొలతగా గ్రామ సర్పంచిగా,లైన్స్ క్లబ్ బాధ్యులుగా, సొసైటీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి,ప్రభుత్వ సహకారంతో కిష్టారం లో అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి,కిష్టారాన్ని అభివృద్ధి పథంలో నడిపించారు. ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పదంలో ముందుకు నడవాలని అనేక సౌకర్యాలు ఏర్పాటు చేసి, పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించిన మహనీయుడు అని అన్నారు. ఆయన మృతి సమాజంలో తీరని లోటు అని సంతాపం వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో సొసైటీ వైస్ ప్రెసిడెంట్,తాటి ఈశ్వరి, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పుల్లారావు , డైరెక్టర్లు అప్పారావు, లోకేశ్వరరావు, అప్పారావు,దుర్గాప్రసాద్, బిక్షపతి,కుమారి,విజయ్ కుమార్ రెడ్డి,రామకృష్ణ, లక్ష్మీనారాయణ,రామకృష్ణ, గ్రామ పెద్దలు ఉడతనేని అప్పారావు, మాజీ సర్పంచ్ పానెం రేణుక ఈశ్వర్, మాజీ ఉపసర్పంచ్ కొలపనేని ధనుంజయ రావు, మాజీ ఎంపీటీసీ పాలకుర్తి సునీత రాజు, సొసైటీ సీఈవో జువ్వాజి వినయ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.